which come to the abhyasi but we try to clean every centre of the nerves and the mind lake (Chit Lake) itself. We clean the very bottom of the mind lake from where the waves start. If we somehow succeed in stopping its waves, the matter which gives them rise will remain as it is. It is possible that by the force of the will the thought waves may be stopped, but the matter which had given rise to those thought waves remains. And if it is not removed, the liberation is not possible. We should proceed in a natural way so that the poison at the root may be removed. Our associates also complain of the incursions of the thoughts, but they are happy at the same time since they find thoughts less disturbing. We can attain liberation, as our scriptures say, only when we are free from the coil of past Samskaras or impressions. The present Samskaras are so much controlled by themselves that no further Samskaras are allowed to be formed. It is of course a spiritual state. And we come to it easily in Sahaj Marg when we go deep into the Consciousness. "[S S. 112]

15. He strongly affirms ".... that such a masterly type of spiritual training cannot be had anywhere but in our sanstha which runs under the kind grace of my great Divine Master. It is certain that the followers of such a highroad to Divinity have ever been few

at all times and in all yugas. Only those who are destined for liberation are attracted to it with eagerness and zeal." [Silence Speaks 175]

16. Master while exhorting us to develop humility said "As a matter of fact all of us are like beggars at the Master's door, having a begging bowl in hand which the Master readily fills. But when the bowl is already full with things other than spirituality, the question of getting anything from Him does not arise at all, for anything poured into it will flow out at once. The primary thing for us to do is therefore to make ourselves empty of all these so that it may be filled up with Master's grace."

"But it is a matter of pity that I find all my warnings going unheeded; few seem to be trying to develop that amount of capability in themselves. The whole atmosphere is surcharged with the strongest Divine force. Can liberation ever be so easy and cheap? It is definitely the time when everyone should give his entire attention to it, setting aside all other things and feelings. I do not thereby mean to induce you to give up your worldly living, discarding everything including your responsibilities and obligations, but only to give yourself up to

your Master in a spirit of surrender, availing of the time as best you can. The Master does a lot for you even without your knowledge, to inspire you with the true feelings required for your spiritual uplift. But then there must be a true response from your side too. You must promote within him the intensity of feeling which might compel him to push you on and on. That is, as a matter of fact, your part in the enterprise and for that you have to develop intense love and devotion."[S.S. pg 74]

17. Master states that "At the stage of liberation one is relieved of all the five kosas or sheaths, without which one's naked form could not have come into view. Complete freedom from these kosas is an essential feature of Realisation, and that is possible within the life-time of a man too. All these things shall come during the course if only one remains adhered firmly to his final object or goal." [Silence Speaks 392]

18. Master said "If we go with the full force at our command towards our main goal, the world would itself become a second thought. Go on doing the process of meditation till it is matured. This is the last stage of meditation. When we become one with the real thing, the things following it grow so dark that we do not

perceive them. In other words, we become blind in this respect and our vision for the real thing improves and we bring it to such a standard that we are lost altogether. When this condition comes we feel that we are in the state of liberation. If this condition is matured then there is the end of all miseries - no pain, no sorrow, no enjoyment and no pleasure. The machinery of body now works without producing impressions upon us. In other words, the body becomes an automatic machine which runs by itself as duties demand. Here is the end of everything and there is no making of samskaras. Here is the point where we surrender ourselves in toto automatically. This is the essence (Tattva) of the Bhagavad Gita. This is the condition which the angels crave for. It is reserved for the human being alone." [S.S. pg 478]

19. Master wants us to turn totally towards God and treat all existence as his expression which we are duty bound to serve. He says "If we turn our interest towards God in the real sense, then all these things fade out in the end, and gradually the result will be that condition which Lord Krishna has described. What is that condition? Man begins to feel himself actionless and this condition, when it grows and reaches a high level, stops the

formation of impressions or samskaras. And if one ever stepped into this condition and went on further, then what remains? One part of it will be what is called the state of liberation in one's lifetime called jeevan-mokshagati. What a word which people are trying to prove in many ways!" [Silence Speaks 372]

20. Master dismisses the notion that liberation is too tough for the grhastha and asserts that "The popular belief that the attainment of liberation is not only difficult but also impossible within the span of one life is a mistaken notion. Who knows, this very life of ours might be the last one to bring us to the level of liberation. Indeed our Great Master has boldly asserted that one can, for sure, attain liberation in this very life, nay, even in a part of it, provided one is really earnest about it and has the fortune of having a proper guide. This he has practically demonstrated in many instances which only direct experience can prove." [Showers of Divine Grace pg 61]

21. For everything there is a price. One needs to understand that nothing is acquired by no effort. Master stresses this when he says that "Everybody likes freedom. But few take care to acquire `freedom from freedom'. This higher stage is the result of total

submission to Master Supreme. It is all absorbing attachment (bondage) to Reality alone, which liberates one from every other bondage. Liberation can make one free from all the earthly bondages. When a person wants his Evolution, Nature helps him. Doctor gives bitter pills to the patient, even when he loves the patient dearly. God wants to see His creation quite befitting, pious and clean. So it is the Law of Nature that He does everything necessary to open the door of Evolution."[Showers of Divine Grace 88]

22. There is a current belief among us that recitation of the name of the Lord Hari is all and enough to get liberation. This has led to many cults and religions. Master states that "Now about reciting God's name over and over again advised by certain sages as the surest means of Liberation in the Kaliyuga, I believe that unless we merge ourselves in the vibrations produced by reciting God's name we can never be sure of getting the desired result." [Silence Speaks pg 44] Please note the broad minded approach of the Master and understand that he is hinting at the almost practical impossibility of one merging in the vibrations of the name of the Lord. It is a matter of our experience that the same Name of God sung by some is more attractive to us than others.

These Nam Kirtans set to music of sorts is more absorbing to the sensuous ears than the ones sung by devoted ones immersed in the thought of the Master. Frankly please introspect whether you ever liked the song of the Master " deenana..." The sensuousness made you feel that is not attractive. If that is the case of the Master like Rev. Babuji Maharaj what to talk of others. Let us see the facts and choose the reality.

23. Master asserts that "Our method is so simple that for this very reason it sometimes becomes very difficult for people to realise its true significance. Difficulties arise when people do not take God just as He is, but fit Him into numerous artificialities created in their own minds to suit their own taste and likings, and thus put Him completely within the sheath of maya. They worship Him as such, with the result that they themselves get engrossed in maya, or in other words they become the worshippers of maya in gross form. Now if anyone comes up to explain it to them they run away from him thinking that he is trying to delude them. They appreciate more the Mahatmas who, being themselves dyed in various hues of maya, offer them colourful things which are suited to their taste. The common mistake is that they do not care to pay attention to these most

vital facts and they seek for liberation from those who have it not. Really most of them do not have any aspiration for liberation at all. They adhere to gods and goddesses only to serve their worldly ends."[Silence Speaks pg 57]

24. Please observe the humility of the Master when he says "I earnestly pray that all of us, leaving our prejudices, may come to the path of righteousness which promises Liberation."(SDG 123)

25. Master states that "Spirituality ends in Divinity, and Divinity ends in its Real Essence. Man after liberation gains nearness to God; and enters into a sphere where even Silence is silent. Liberation in body is also a chapter in spirituality. Material science cannot explain further after matter is left out. Spirituality is a sort of feeling or consciousness of the Highest. It is the doorway to enter into Divinity pure and simple i.e. the Highest Evenness all along." [Showers of Divine Grace pg 130]

26. Master in his Auto biography noted that "People be (are to be) encouraged to acquire (real) faith; structure and develop themselves; engage in preaching and spreading (real sort of) the

science of the Ultimate (Brahma-Vidya) all around (everywhere). ...Thousands of (past) lives have gone by: no more should now be allowed to slip away. Liberation is not at all something difficult: it requires just (the right) attachment of thought! [Path to Perfection 66]

* * *

**The process we start with, and which we lay stress upon, is meditation upon the heart under the guidance of the force of one's master who has attained perfection, and has within him the capacity of transmission. Such a master keeps away things barring our spiritual growth. Spiritual waves from the master continue to flow into our hearts making us calmer and calmer day by day. If we are deep-rooted in meditation, we connect our link with the innermost thing desired. Devotion of course increases the capacity and smoothens the way. If we make our heart the target of masterly force we begin to expand inside, with the result that in the long run we find ourselves stretching throughout the Godly empire.**

**- Pujya Babuji Maharaj**

-

# ప్రాణాహుతి యొక్క విశిష్టత

**- పూజ్య శ్రీ రామచంద్రజీ మహారాజ్**

మహాత్ములు యాదృచ్ఛికముగా జన్మించరు. ప్రపంచము ఆతురతతో యెదురుచూచినపుడు వారు జన్మించెదరని స్వామి వివేకానంద చెప్పిరి. మహాత్ములు వచ్చి వారి పని నెరవేర్చి వెళ్ళిపోయెదరు. ఇది ప్రకృతి యొక్క ధర్మము. ఆధ్యాత్మికతకు నెలవైన భారతదేశము, సనాతనమైన యోగ విధానమును పూర్తిగా మరచి చీకటిలో కొట్టుమిట్టాడుతున్నది.

ఆధ్యాత్మికత యొక్క స్థానములో స్థూలత్వము ఆవరించి యున్నది. అజ్ఞాన మేఘములు పూర్తిగా క్రమ్ముకొని, ప్రాణాహుతి ప్రసారము అనునది మనకు క్రొత్తగా మారినది. అధ్యాత్మికత నిస్సహాయతలోనున్న ఈ దశలో మనలను ఉద్ధరించి, పరిస్థితులను చక్కదిద్దుటకు ఒక గొప్ప వ్యక్తి అవశ్యకత యెంతైనను కలదు.

ఆ పరిస్థితులలో, ప్రకృతియొక్క శక్తి మానవరూపు దాల్చి, భారతదేశములోని ఉత్తరప్రదేశ్ రాష్ట్రములోని ఫతేఘర్‌లో, సమర్ధగురు మహాత్మ శ్రీ రామచంద్రజీ వారి రూపములో భూమికి దిగివచ్చినది. ఈ ఆధ్యాత్మిక ప్రతిభాశాలి, బసంతపంచమి, ఫిబ్రవరి 2వ తేది 1873న ఒక గౌరవనీయమైన కుటుంబములో జన్మించిరి. ఆయన ఆధ్యాత్మిక సాగరమును మధించి సవరించిన ఒక క్రొత్త యోగ

విధానమును కనుగొనిరి. అందరు దీనిని సులువుగా గ్రహించ గలుగుట వలన చాల సమయమును కాపాడుకొనవచ్చును.

ఎవరైనను హృదయముతో ఈ విధానమును చూచినపుడు ఆశ్చర్యమునొందెదరు. ఇపుడు సత్‌తత్వప్రాప్తి చాలా సులభమైనది. ఇది చాల కష్టమైనదను పాత అభిప్రాయము యిప్పుడు తుడిచి పెట్టుకొని పోయినది. సహజమార్గ విధానమని పిలువబడుచున్న ఈ సాధనా విధానములో ముఖ్యమైన ప్రాణాహుతి ప్రసారమను ప్రక్రియవలన పని సులభమైనది. మన దేహములో ముఖ్య భాగమైన హృదయముపై ధ్యానముతో మొదలు పెట్టెదము. యాత్ర మొదలైనపుడు మార్పులు అనుభవములోనికి వచ్చును. మనలో కలుగు మార్పుల గూర్చి "అనంతము వైపు" (Towards Infinity) అను పుస్తకములో వివరించబడినది కావున నేను యిక్కడ చెప్పనవసరములేదు. ప్రతి గ్రంధివద్ద నాలుగు స్థితులు అనుభూతి చెందెదము. మనము ముందుకు సాగుతున్న కొలది మనలోని మార్పులు సరళత్వమును పొందును. జీవుని యొక్క అంతిమ స్థితిని చేరువరకు యివి కొనసాగును.

పిండ దేశములోని అన్ని గ్రంధులలోను మన యాత్ర ముగిసిన పిదప మనము బ్రహ్మాండమండలమునకు చేరెదము. ఇది విశ్వ గతమైనది. ఇచట ప్రకృతి యొక్క అన్ని శక్తులు పనిచేయుచుండును. మనము వాటిలో

లయమగుటకు ప్రయత్నము చేసెదము. ఇది చాల పెద్ద స్థానమనుటలో సందేహము లేదు. కాని దీని తరువాత వచ్చునవి ఇంకను విశాలమైనవి. ప్రతి గ్రంధి దానికదియే ఒక ఖండము. మనము ఆ ప్రాంతములో పయనించునపుడు దాని పరమానందము అనుభవములోనికి వచ్చును. దీని తరువాత మనము పరబ్రహ్మాండ మండలములోనికి ప్రవేశించెదము. ఆ తరువాత ప్రపన్న స్థితి చేరెదము. ఇచట మనకు పరిపూర్ణమైన భక్తి మరియు భగవంతుని గొప్పతనము అనుభవములోనికి వచ్చును. దీని తరువాత ప్రభు స్థితిలో సృష్టిలో మన వంతు అనుభవములోనికి వచ్చును. ఆ తరువాత ప్రపన్నప్రభు స్థితిలో పై రెండు అనుభవములు సున్నితమైన స్థితిలో అనుభవములోనికి వచ్చును. దీని తరువాత వున్న 64 గ్రంధులను నేను కనుగొంటిని. ఈ గ్రంధులన్నిటిలోను యాత్ర ముగించిన వ్యక్తికి శక్తి కలుగును. ఈ గ్రంధులన్నిటినీ దాటిన పిదప కేంద్ర స్థానములో ప్రవేశించెదము. ఇది పరిపూర్ణముగా భగవంతుని సామ్రాజ్యము. నేను కనుగొనిన విధముగా అచట కాంతివంతమైన ఏడు వృత్తములు కలవు. మనకు అత్యున్నతమైన గురువు లభించినపుడు ముందునకు యాత్ర సాగించి ఈ వృత్తములను దాటెదము.

ఇంతటితో మన యాత్ర పూర్తి కాలేదు. ఈ కాంతివంతమైన వృత్తములను దాటిన పిదప, సాధకుడు ఈ

విశ్వమంతా తాను విస్తరించిన అనుభూతిని పొందుట ఆరంభించును. అపుడు దివ్య జ్ఞానము యొక్క స్థితి వచ్చును. ఆ తరువాత పరమాత్మ దర్శనము మన అనుభవములోనికి వచ్చును. చివరగా బ్రహ్మములో లయావస్థ మొదలగును. ఈ స్థితిలో జీవిత సమస్య పరిపూర్ణముగా పరిష్కరింప బడును. మన ఆధ్యాత్మిక కార్యకలాపములన్నిటికి యిదియే ఆఖరి దశ. కాని యిది యెన్నటికి అంతము కాదు. ఈ క్రమమును పూర్తి చేయుటకై అనంతములో ఈదుట మొదలు పెట్టెదము. సత్‌తత్వము వైపు మన ప్రయాణములో, అత్యున్నతమైన స్థితిలో మాత్రమే, శరీరములోని అణువులన్నీ శక్తిగా పరిణతి చెందుట ఆరంభమగును. ఆ తరువాత శక్తి దాని సంపూర్ణమైన స్థితికి పరిణతి చెందును. మానవుడు పరిపూర్ణముగా దైవత్వమును పొంది, తానే ఒక శక్తిగా మార్పు చెందును.

* * *

**ఆధ్యాత్మిక లక్ష్యము**

(30.1.1982న షాజహాన్ పూర్‌లో బసంత్ పంచమినాడు ఇచ్చిన సందేశం)

**"మనమంతా మానసికంగా, నైతికంగా, ఆధ్యాత్మిక పరంగా సహోదరులం. ఇదే మానవ జీవితపు ప్రధాన లక్ష్యము. ఇప్పుడు అవీ, ఇవీ, అన్నీ పోయినవి. నిలచినదల్లా ఆయన పనిలోనూ, పరిసరాల్లోనూ పవిత్రత మాత్రమే. ఇది మనుష్యుల ఆధ్యాత్మిక విధిని పరతత్వముతో తీర్చిదిద్దుతుంది."**

**- పూజ్య బాబూజీ మహారాజ్**

# ప్రార్థన

**- శ్రీ కే. సి. నారాయణ**

ఈరోజు మన ముందున్న విషయము 'ప్రార్థన'.

ఇప్పుడు ఈ ప్రార్థనతో మనము ఏదైనా గాని సాధించగలము అనేది ఒకటి మనము తెలుసుకొనవలసి వున్నది. ప్రార్థన అనే దానిని బాబూజీగారు మన సాధనకు అనుసంధానము చేశారు. ఏవిధముగా తీసుకు వచ్చారు అంటే నిదురించుటకు ముందు చేయవలసిన ప్రార్థనగా చెప్పారు.

"రాత్రి పరుండబోవుటకు ముందు భగవంతుని సన్నిధానమును భావించుచూ, తెలియక చేసిన తప్పులకు దీనతతో పశ్చాత్తాపమును తెల్పుకొనుము. అట్టి తప్పులను మరల చేయనని కృతనిశ్చయముతో వినమ్ర భావనతో క్షమాభిక్షను అర్థించి ప్రార్థింపుము."

దీని ద్వారా మన యొక్క మానసిక స్థితిని గురించి ఆయన అడుగుతున్నారు. ఆ వివరణము గాని మీరు చదివితే ముఖ్యంగా మీరు తెలుసుకునేది ఏమిటంటే:

1. జీవిత లక్ష్యము - జీవిత లక్ష్యము అనగా ఏమిటి?
2. మానవుని జీవితములో పరిపూర్ణత - మానవుని జీవితములో పరిపూర్ణత అనగా ఏమిటి?
3. పరిపూర్ణత - పరిపూర్ణత అనగా ఏమిటి?
4. మనిషి ఎప్పుడు పరిపూర్ణుడు కాగలడు?

దానికి బాబూజీ పరంగా మనకు లభించే జవాబు ఏమిటంటే:

1. నీవు ప్రభువును నిజముగా ప్రభువేయని గుర్తించుట
2. నీవు ఆతని దాసుడవని గుర్తించుట
3. మరియూ నిన్ను నీవు ఆతని సేవకు సంపూర్ణముగా అర్పించుకొనుట

మూడు విషయాలు చెప్పాడిక్కడ. ఇదే మానవ జీవితములో పరిపూర్ణత అంటాడు, మానవ జీవితములో పరిపూర్ణత అంటే ఇదే! అంటే మన అధ్యాత్మిక యాత్రలో గాని, ఆదిభౌతికంలో గాని, ఎటువంటి స్థితిని నీవు పొందినాగాని, నువ్వు చక్రవర్తివి అయినాగాని ఇక్కడ, ఆధ్యాత్మిక విషయంలో ధర్మచక్రవర్తివి అయినాగాని, నీవు ఎటువంటి స్థితిని పొందినాగాని బాబూజీగారి మాటల్లో చెప్పాలంటే, మహాపరిషద్ ఆయనకి ఏద్వైతే వుందో, అది వున్నాగాని, ఆయనే మహాపరిషద్ ఈ రోజు. ఈ రోజు అంటే ఇంకో వెయ్యి సంవత్సరాలదాకా ఆయనే వుంటాడు. అటువంటి వ్యక్తి, అటువంటి విశిష్టమూర్తిత్వము కూడా నేర్చుకో వలసినది, తెలుసుకోవలసినది ఏమిటి అంటే 'భగవంతుడు భగవంతుడే', 'ప్రభువు ప్రభువే'.
ఈ విశిష్టమూర్తిత్వము, ఈ మహాపరిషద్ కూడా ఆ భగవంతునికి దాసులేనని, మరియూ ఆయన సేవకై ఆత్మసమర్పణ చేసుకొనిన వారేనని. అది ఆయన స్థితి.

మన స్థితి, అది ఏద్దైనను, బ్రహ్మాండములో వుండడమో, పర బ్రహ్మాండములో వుండడమో, పిండదేశములో వుండడమో లేక ఎక్కడా వుండకపోవడమో, ఎక్కడ వున్నాగాని ఏదో ఒక స్థితిలో వుంటాము. ప్రభువును ప్రభువుగా ఎఱుక గలిగియుండుట మరియు తాను

దాసునిగా/సేవకునిగా తెలిసి వుండుట. ఎల్లప్పుడును భగవంతుని సేవ చేయుటకు ఇచ్ఛ కలిగియుండుట, భగవంతుని సన్నిధిలోనుండి ఎల్లవేళలా భగవంతుని సేవ చేయుట. ఈ విధముగా తనను తానుగా సమర్పించుకొనుటయే మానవజీవితమునకు పరిపూర్ణత అందురు.

ఇది ఎప్పుడు సాధ్యము అవుతుంది అని అంటే, మనము శూన్యతా స్థితిలో ఉన్నప్పుడు మాత్రమే సాధ్యము అవుతుంది. మన కోరికలంటూ లేకుండా దైవేచ్ఛ మాత్రమే మన ఇచ్ఛ అయినప్పుడు మాత్రమే వీలుపడగల విషయమిది. అందువలన ప్రార్థన చేయడానికి అర్హత ఏమిటి అంటే మొదట నీవు శూన్యతా స్థితిలో ఉండాలి.

అటువంటి వాడు ఎందుకు ప్రార్థన చేస్తాడు? వాడు ప్రార్థన చెయ్యడు. నా ఉద్దేశంలో వాడు కోరుకునేది ఏమీ లేకపోతే, శూన్యతా స్థితిలో వున్నవాడు చేసేది ఏమి ప్రార్థన అని అంటే అది విశ్వ క్షేమము గురించి చేయు ప్రార్థన అవుతుంది.

మన చైతన్యము ఉందే అదే మన యొక్క వ్యక్తిత్వము. అత్యున్నత స్థితికి చేరి, ఆస్థాయిని తనలో

నిలుపుకొనగలిగిన వ్యక్తిత్వము ఎల్లప్పుడూ 'ప్రార్థనా స్థితి' లోనే ఉంటుంది. ఎల్లప్పుడూ దైవము యొక్క ఉనికి వుంటూ, మనమాతనికి దాసులమని మాత్రమే అని గుర్తించుకొను స్థితిలో వుండుటయే ప్రార్థన.

ప్రార్థనా విధానమును, చాలావరకు సాధారణమైన దిగువస్థాయికి మనము తీసుకొని రాగలిగితే, దిగువస్థాయి అంటే నా ఉద్దేశ్యములో స్థూలస్థాయి అని కాదు. ఇటువంటి అత్యున్నతమైన భావన, శూన్యస్థితిలో వున్నప్పుడు మాత్రమే ప్రార్థన వీలవుతుంది. మనము అంతటి అత్యున్నతస్థితి లో లేము కాబట్టి, మనకు అన్వయించుకోవల్సిన పద్ధతి ఏమిటి అంటే ఆయన చెప్పిన ప్రార్థన వచ్చింది. దాంట్లో ఏముంది?
"ఓ ప్రభూ! మానవజీవనమునకు నీవే యధార్థ లక్ష్యము. - అనగా భగవంతుని భగవంతునిగా ఎఱుకగలిగి యుండుట అయినప్పటికీ, మేము మా కోరికలకు బానిసలముగా వున్నాము. ఇక్కడ జరిగిన మార్పును గుర్తించండి. మన నిజస్థితి ఏమిటి? మనము భగవంతునికి దాసులముగా ఉండవలసినది. అలా వుండుట పరిపూర్ణత అవుతుంది. కాని మనము మనకోరికలకు దాసులము అయి వున్నాము. అందుకని ఇది దిగువ స్థాయిలో సవరించిన ఒక ప్రార్థన.

ఇక్కడ ఉత్పన్నమయ్యే ప్రశ్న ఏమిటంటే ఎవరు సహాయము చేయాలి? ఇంతకు ముందున్న విధంగా అయితే, మనము భగవంతునికి సేవ ద్వారా సహాయము అంటున్నాము. కాని మనము ఇంకా ఆస్థాయికి ఎదగలేదు. కాబట్టి మనము ఆయనకు సహాయము చేయగలిగే స్థితిలో లేము. అందువల్లనే మనము భగవంతుడినే మనకు సహాయము చేయమని అడుగు తున్నాము. 'మేము ఆధ్యాత్మికోన్నతికి ప్రతిబంధకములయిన మాకోరికలకు బానిసలమై వున్నాము. ఈ పరిస్థితినుంచి మనలను విముక్తులనుచేసి ఆయనకు సేవ చేయగలిగే స్థాయికి చేర్చమని' కోరుతున్నాము. "ఆస్థితికి మమ్ము గొనిపోవుటకు నీవే ఏకైక దైవము, శక్తివి" అని వేడుకొనుచున్నాము.

భగవంతునికి దాస్యము, మనము భగవంతునికి దాసులము కావాలి. కాని, ప్రస్తుతము మనము కోరికలకు బానిసలమయి వున్నాము. అందువలన, పూజ్య బాబూజీగారికి, అత్యున్నత సూక్ష్మచైతన్యస్థితిలో వచ్చిన ప్రార్థన ఎవరికైతే ఉపయోగపడుతుందో, మనకి ఉపయోగపడాలో, అటువంటి ప్రార్ధన అలా సవరణము చెంది వచ్చినది.

కాని పదవ ఆదేశములో మాత్రం ఆయన అసలు విషయాన్ని స్పష్టము గా చెప్పాడు. మన స్థితి ఏమంటే "ప్రభువు (Master)ను నిజముగా ప్రభువేయని గుర్తించి తానాతని సేవకు సంపూర్ణముగా నియుక్తుడైన దాసుడనని భావించుటయందే మానవ జీవితమునకు పరిపూర్ణత గలదు". ఈ స్థితిలో మనం లేము కాబట్టి ఆ ప్రార్ధన ఇచ్చాడు. ప్రార్ధన ఇచ్చి ఏమన్నాడు? నా చేత కావట్లేదనేసి ప్రార్ధన చెయ్యి అంటాడు. ఎందుకు పడుకునేముందు చేయాలి? మన అంతిమ లక్ష్యము ఏమిటి? విశ్రాంతి, చిట్టచివరి లక్ష్యము విశ్రాంతి.

నీవు పడుకునే దానికి ముందేమిటి. ఇది భౌతికంగా దానికి ప్రతీక. ఇది ఒక విధమైన ప్రతీక. దాని యొక్క నకలు, ఒక అనుకరణ.

మనము ప్రతి రోజు పడుకొంటాము అంటే విశ్రాంతి పొందుతాము. అలా విశ్రాంతి అని దేనిని మనము కోరుకుంటామో అటువంటి స్థితి లోనే మన శరీరము కూడ వుంది. కాబట్టి ఆ శరీరము మనకు సహకరిస్తుంది. అటువంటి స్థితిని మనము అవకాశముగా తీసుకొని ఆ సమయములో ప్రార్ధన చేయాలి అన్నాడు.

ఇప్పుడు మనకొచ్చిన ధౌర్భాగ్యమేమిటి, ఆ నిద్ర మనకి ముంచుకొచ్చేస్తోంది. అది మనలను ప్రార్థనను చేసుకోనివ్వదు. సరే ఒక అర సెకండో, ఒక సెకండో, రెండు సెకండ్లో, ఒక నిముషమో, మహా అయితే పది నిమిషాలో ఇంతకంటే మనం సాధన చేసేది లేదు. ఇక సాధన కూడా లేదు. ఇక్కడ ఇంకా ఏముంది? ఏడవడమే, అయ్యా నాకు చేతకావట్లేదు, నువ్వు సహాయంచెయ్యి. ఇదే కదండి దాంట్లో ఉన్న పరిస్థితి. ఒక మాటలో చెప్పాలంటే అదే పరిస్థితి. దాన్ని మనం చెయ్యలేకపోతున్నాం. ఎందుకు చెయ్యలేకపోతున్నామనంటే సోమరితనము, మత్తు.

ఇలా కాకుండా, మనయొక్క జీవిత లక్ష్యమును నిర్ణయించుకోవాలి. మన జీవిత గమ్యం. ఏదైతే విశ్రాంతి అనేది ముందుగానే మనం నిర్ణయం చేసుకుంటామో, ఈ శారీరక విశ్రాంతి చేసేదానికి ముందు కాస్తంత సమయము తీసుకొని నీయొక్క బలహీనతలు అన్ని కూడా ఆయనకి చెప్పి, నీ తప్పిదాలాయనకి చెప్పి, దానికి పశ్చాత్తాప పడుతూ ఒక విధమైన ఒక అతి వినమ్ర సమర్పణ, అంటే ఏమిటి? వినమ్రతతో, నాచేత కాదు నీవే సహాయం చెయ్యాలి అనే ఒక భావంతో మనం గాని ఆయన్ని కోరుకుంటే దానికి స్పందిస్తాడంటాడు, జవాబిస్తాడు అనంటాడు.44 ఎవరు? మాస్టర్

స్పందిస్తాడంటాడు. దానిలో ఏమంటాడు? ఈ వినమ్రతా భావము వస్తే, వెనువెంటనే అతనొస్తాడంటే, ఎప్పుడొస్తాడు? దానికి ఇంకొక నిబంధన పెట్టాడు. భగవంతుని దృష్టి తప్పితే ఇంకేదీ కోరకుండాగాని, అంటే ఏమిటి? నీవే తప్ప ఇతఃపరంబెరుగను అని చెప్పాలి. లేదులేదు నాకు నేను రేపటి నుంచి నేను ఈ తప్పిదాలు చెయ్యకుండా నా శ్రమతో నేను బాగుపరుచుకుంటాను అనేది కాదిక్కడ. బాగుపరుచు కుంటాననే నిర్ణయం మీరెట్లాగు చేస్తారు. కాని దానిపైన ఆధారపడి మన స్వప్రయత్నముతో మన ప్రయత్నముతో దాన్ని బాగుపరుచు కుంటామంటే మాత్రం అది వీలుపడదు. అప్పుడు భగవంతుని దృష్టి మనవైపు పడదు. ఇంతకుముందు ఆయన చెబుతూ నువ్వు ద్వారకా నివాసా అని మొదలెట్టామనుకోండి, ద్వారకతో పోయినంత మాత్రాన మనకు సమస్యాపరిష్కారము అయిపోతుంది అనేది, రిషికేష్ పోతే అక్కడ సమస్యాపరిష్కారము అవుతుందనుకుంటే, మరి ఆ పరిష్కారము ఎంత వరకు అవుతుందో అంతే అవుతుంది. దాని గురించి చర్చించే అవసరము లేదు. మొత్తము కూడా ప్రభువు చేత, ఆయన వల్లనే మొత్తము జరగాలి అనే ఒక పూర్తిగా ఆయన పైనే ఆధారపడివున్న భావనతో, భక్తితో గాని మనం ప్రార్థన చేస్తే తనకు తానుగా ఆయన దృష్టి నీవైపు మరలుతుంది అంటాడు.

అందువలన, నిదురపోయే ముందు సమయములో మనము నేర్చు కోవల్సింది ఏమిటి అని అంటే, నీ చిట్టచివరి దశ యొక్క ప్రతిబింబముగా నిన్ను నీవు చేసుకొంటున్నావు.

తెల్లవారు జాము వచ్చేసరికి ఏమన్నాడు, మొదటి ఆదేశములో మీకు సూర్యోదయముతో కూడా, అంతకు ముందుగా గాని లేవమని. నీ యొక్క ఆ సమయం ఉపయోగించుకోమంటాడు. మొత్తం దీంట్లో కూడా సత్యపథమార్గ సిద్ధాంతంలో కూడా, ఏదైతే ప్రకృతిలో వుందో దాన్ని పూర్తిగా ఉపయోగించుకొని మన సాధన చెయ్యమంటాడాయన. తెల్లవారు జామునే ఎందుకు చెయ్యాలి, ఎనిమిది గంటలకు నేను లేస్తానంటే, ఎనిమిది గంటలకైన లేవవచ్చు తరువాతైనా లేవవచ్చు అదికాదు ముఖ్యాంశము అక్కడ. ఆయన చెప్పిందేమిటంటే, నీవు ప్రకృతి సహాయము కావాలనుకుంటే, నీకు ప్రకృతి సహాయం చెయ్యాలనుకుంటే, అది వుంది. అందుబాటు వుంది. సంధ్యాసమయం తెల్లవారు జామున కూర్చుంటే ఏదైతే ఇది రెండింటికి, ఒక activity కి inactivity కి సంధ్య వుంటుందో అక్కడ మొదలు పెట్టు నీ సాధన. నువ్వు సాయంకాలం వచ్చేసరికి విశ్రాంతి తీసుకుంటావు. నీవు అలసివుంటావు. మనసులో పెట్టుకో. నీవు దీనికి similar

situation లో ఉంటావు కాబట్టి ఆ సమయములో నీవు ప్రార్థించు అని అంటాడు. అందుకని ప్రార్ధన అనేది అంత సులువు కాదు. ఇది ఒక్కొక్క స్థితిలో ఒక మాదిరిగా వుంటుంది. మొదట్లో సహజముగా చేసినప్పుడు మన బాధలు మనకుంటాయి, అవి నివేదిస్తూవుంటాం. కొన్ని రోజుల తరవాత ఈ బాధలు వుంటూనే వుంటాయి, నాయనా నీపైన నా మనసుంటే చాల్లే అనేసి ఒకటంటాం. సరే నీ పైన నాకు పెద్ద దృష్టి ఏమీ అక్కరలేదులే నాకు నీ పని చేస్తే చాలు అని అంటాం. నువ్వు నన్నేం చూడనక్కరలేదులే, నీపని నేను చేస్తే చాలు అని ఒక స్థితి కూడ వస్తుంది ప్రార్ధనలో. ప్రార్ధనలో మనమేమి కోరుకుంటామంటే కైంకర్యమే చివరిగా అవుతుంది. కైంకర్యమే అంతిమ లక్ష్యము కూడా. మొదట్లో మనకు ఆయన యొక్క సాక్షాత్కారం కావాలని గాని ఆయన సన్నిధానం కావాలని కోరుకుంటాము. కాని ఆ తర్వాత జరిగేదేమిటంటే కైంకర్యమే నాకు సర్వము. కైంకర్యము అన్నిటికన్నా ముఖ్యము, అదే ఆది అదే అంతము అంటాం. ఇవన్నీ కూడా స్థితులు. ఇప్పుడు దాని గురించి అర్ధము చేసుకోవడం బుద్ధి పరంగా అది అంత సులువుగా అర్ధమయ్యే విషయాలు కావు. అందుకే పరంపరలో పెద్దగా దీని గురించి మాట్లాడరు.

ఎందుకంటే ఆ స్థితికి వచ్చినప్పుడు చెబ్దాంలే అని వాళ్ళ ఉద్దేశ్యం.

కాని ప్రార్ధన అని మనకి ఏదైతే ఆయన చెప్పాడో, ఆ సమయమును సాధ్యమైనంత ఎక్కువగా ఉపయోగించుకొనవలెను. కాబట్టి రాత్రి పరుండబోవు సమయములో సోమరితనమును మానేసి కాస్తంత వినమ్రతతో, అణుకువతో మనముగాని ఆయనను ప్రార్థించగలిగితే, మనప్రార్ధన తప్పనిసరిగా విజయవంతమగును. ఆయనపైన పూర్తిగా ఆధారపడినప్పుడు తప్పకుండా ఆయన మిమ్మల్ని వింటాడు. కాని మనలో అన్యధా శరణం నాస్తి అనే భావము మాత్రం మనస్సులో నిండివుండాలి.
నీవే ఏకైక దైవము మరియు శక్తివి. 'ఏకైక' అనే పదానికి అర్ధము చాలా వుందక్కడ. అంటే మనము విశ్వసృష్టికి మూలకారకుడైన దైవము గురించే మాట్లాడు తున్నాము గాని వేరెవ్వరిని గురించి కాదు.

**('ప్రార్ధన' గురించి 1996 బసంత్ ఉత్సవములో పూజ్య శ్రీ కే.సి. నారాయణ గారు ఇచ్చిన ప్రసంగముపై ఆధారితము. )**

* * *

ప్రార్థన భక్తికి చిహ్నము. అది మనము పవిత్రమైన దివ్యత్వముతో సంబంధము ఏర్పచుకొన్నామని తెలుపును. దివ్య గురువర్యుల భావన మనలో ఏర్పడినప్పుడు, మన స్థితి ఒక దాసునిగా మారును. ఇప్పుడు ఆయన సేవయే ఆ దాసుని విధి. ఇదియే దాసునకు, గురువర్యులకు మధ్య అనుసంధానము.

\- పూజ్య బాబూజీ మహారాజ్

# INSTITUTE OF SRI RAMCHANDRA CONSCIOUSNESS
# HYDERABAD, TELENGANA

## TRAINING PROGRAMME

Institute of Sri Ramchandra Consciousness, Hyderabad is conducting free Training Programme for those who are interested in Pranahuti Aided Meditation for consecutive two days on Second Saturday and Second Sunday of every month. The training programme will be conducted at "IMPERIENCE" training centre. Those who are interested may contact over telephone or log onto our website www.sriramchandra**.in** for registrations.


**IMPERENCE**

**Centre for reaserch and Training in**
**Pranahuti Aided Meditation**

5th Floor, Laxmi Paza, Entrenchment Road,
East Marredpally, Secunderabad – 500 026
Web:www.sriramchandra.in

**We have assembled here on a very auspicious occasion to celebrate the Birth Centenary od our Great Master Samartha Guru sri Ram Chandraji Maharaj of Fatehgarh (U.P.). We should utilize this occasion in getting into the Master and Master alone, lwhich will act as food and tonic for spiritual elevation. Remembrance should be in a way ha we feel the thought of remembrance oozing out from the objects everywhere. It is the real remembrance which mortals can have. It is a play for our good.**

**- Pujya Babuji Maharaj**